# దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు

(Devudu Ninnu Preminchuchunnadu)

నీకు తెలుసా ? దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు. ఆయన నిన్ను ఎంతగానో ప్రేమించుచున్నాడు. ఆయన అత్యధికముగా నిన్ను ప్రేమించుచున్నాడు గనుకనే ఆయన తన ఏకైక (అద్వితీయ) కుమారుని నీ కొరకు మరణించు నిమిత్తము ఈ లోకమునకు పంపెను. ఈ విషయమై బైబిల్ ఇలా సెలవిస్తున్నది - "దేవుడు ఈ లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచువాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." యోహాను 3 : 16.

యేసుక్రీస్తు ఎందుకు నీకోసం చనిపోయెనని ఆశ్చర్యపడుచున్నావా ? మంచిదే. బైబిల్ ఇలా సెలవిస్తున్నది - "...మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు. ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు." రోమా 3 : 12బి, 23.

అందరును (ప్రతియొక్కరును) అనగా నేమి. ఈ లోకమందున్న నిన్ను వలె, నా వలె నున్న ప్రతియొక్కరును (అందరును) ఏదో ఒక చెడుకార్యమును చేయుచున్నారు. ఉదాహరణకు మీ అక్క దగ్గరగాని, చెల్లెలి దగ్గరగాని లేదా మీ అన్నదమ్ముల దగ్గర గాని లేదా మీ తోటి విద్యార్థుల దగ్గర గాని కోపగించుకొని, వారి యెదుట వెర్రితనముగా నడుచుకొనుట లేదా వారికి విరోధముగా తప్పుచేయుట. ఒకవేళ మీ తల్లిదండ్రులు ఫలానికార్యము చేయమని చెబితే వాటిని చేయక విరుద్ధముగా వేరొక కార్యము చేయుట, లేదా నిజము పలుకకుండా అబద్ధాలు పలుకుట మొ॥ ఏదో ఒక తప్పిదము చేస్తూ వుంటాము.

అందునుబట్టి అనగా మనము చేసిన చెడుకార్యములు (పాపమును) బట్టి యేసుక్రీస్తు మరణించవలసివచ్చెను. మనము చెడుకార్యములను చేయుట దేవునికిష్టముగా వుండదు అలాచేస్తే ఆయన హృదయమున నొచ్చుకొనును, బాధపడును కూడా కాని మనమొక కార్యమును చేశామంటే దేవుడు ఆ చెడుకార్యములను (పాపమును) క్షమించును మరియు మరచిపోవును. ఆ ఒక్క కార్యమేమి ? మంచిది, మనము క్రమముగా మందిరమునకు పోవుట లేదా సండేస్కూల్‌కు పోవుట కాదు. మన తల్లిదండ్రులు మందిరమునకు వెళ్తున్నారు అనుట మాత్రమే కాదు. అంటే ఆ ఒక్కకార్యము చేయుట వలన మీ చెడుకార్యములన్నిక్షమించి, వాటిని మరచి ఒక రోజున పరలోకమునకు మిమ్ములను తీసికొని పోవును. అది మరేది కాదు గాని యేసుక్రీస్తును నమ్ముకొనవలెను లేదా యేసుక్రీస్తు నీ కొరకు చనిపోయెనని నీ మనస్సునందు విశ్వసించవలెను. మళ్లీ యోహాను 3: 16 చదవండి - "దేవుడు ఈ లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచువాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." యోహాను 3 : 16. ఆ వాక్యము ఏమని చెబుతున్నది నీవు ఆయన యందు విశ్వాసముంచినపుడు నశించవు (నరకమునకు పోవు), నిత్యజీవమును పొందుకొందువు అనగా నిత్య నిత్యకాలముగా యేసుక్రీస్తుతో కూడా పరలోకమునందు సంతోషముగా జీవించెదవు.

నేడే ఆ యేసును నమ్ముకొందువా ?